# సిగపూలు వాడె

వాసవ.

పులి.... తలుపు.... వర్షం ....గాలి . . చలి....

తుంపర్లు....అర్థరాత్రి....అతను.. విస్కీ.... ఖాళీ సీసాలు....ఒకటి....కాదు రెం డు........ మూడోది సగం ఖాళీ... జల్లు.... గాలి.... రేపాలు ఊగుతున్నాయి.... అతనువ స్తులో.... మేడమెట్లు....ఆరో మెట్టు....అయిద మెట్టు.... తుపాకీ.... విశ్వబ్దం.... సీసా ఖా ... లేవ బోయాడు.... లేచాడా?.... లేద .. మరో సీసా.... వత్తం.... అరుపులు.... పు ... పులి ఊర్లోకొచ్చింది... అతనులెవలేదు... రిక.... మదన్.... అవును మదన్....బయిట సుపులు.. పులి.... జనం... అరుపులు.... ఖాళీ సాలు.... తలుపు.... అయిదో మెట్టు....పులి... ంజా.... తుపాకీ....పొగలు .... రక్తం ... ు చేతిలో అతను... తుపాకీ గుండుకి పులి.... సుము.... కెవ్వున కేక....

"పదిటి వర్మా! అలా అరిచాన " తాగ బోతున్న విస్కీ గ్లాసుని కిందుంచి డిగాడు. మదన్....

"అబ్బె! ఏం లేదు" అంటూ పోసి చెమటని తుడుచుకోసాగింది. పద్మ.

ఆమె చూపులెక్కడైతే నిలిచిపో హయో సరిగ్గా అక్కడికే చూసాడతను.

"నీ కెన్నోసార్లు చెప్పాను, నక్క డ్నుంచి తీసెయ్యమని, అదక్క న్నంత వరకు నువ్వు మరచి పోవాలనుకు న్న నీ గతం నీకు గుర్తుకొస్తూనే ఉంటుం . వెళ్ళి పడుకో. రెండు రోజుల్లడవగానే ప్తాను. రేపు మాత్రం అదక్కడుండ టానికి ల్లేదు" అంటూ మళ్ళీ మందులో మునిగిపోం డతను.

పద్మ మాత్రం అక్కడ్నుంచి చూపు మరల్చలేదు.

గోడ మీద వేళ్లాడ దీసిన పులి చ ం. తల క్రిందులుగా వేళ్లాడ దీసిన పజీవమైన పులిలా ఉంది. ఆ తల, దగ్గరకొస్తే మింగే నంటు న్నట్టుంది, సరిగ్గా పులి వెత్తిమీదుంద ఫోటో అతను పులి కన్నా భయంకరంగా న్నాడు అతని పేరు మాధవరావు.

మాధవారావు నిజంగా పులే! ' ఈస్సె గ్రేట్ హంటర్' అన్న నిజాన్ని ఎ ా కాద నలేకపోడానికి చాలా నిదర్శనాలు న్నాయి. మృగాలు నిద్రలో వున్నప్పుడు తనొచ్చి చంపేస్తాడని కాదు వాటి భయం, నిద్రపో తున్నప్పుడు అతను కలలోకొస్తే ఊపిరి బిగపసకున్న కళ్ళని ఇక మళ్ళీ తెరవకుండానే ప్రాయ సేయా ల్సొస్తుందని.

ఖచ్చితంగా ఆరడుగులున్న అతని బలిష్ఠమైనవిగ్రహం ఎప్పుడు చూసినా ఏనుగుల్ని తినొచ్చినట్టుంటుంది. అతను గట్టిగా కళ్ళు పెద్దవి చేసి చూస్తే పాముని విషం కక్కెయ్యమని ఆజ్ఞాపిస్తున్నట్టుంటాయి ఆ చూపులు. కడుపులో వున్న మూణ్ణెల్ల శిశువైనా పేగు తెంపుకొని కిందికి జారిపోయేలా ఉంటుంది. అతని ఓమాదిరి అరుపు. అతను మాట్లాడుతూంటే ఇనుపరేకుని చింపుతున్నట్టుంటుంది.

ఆ వూరి మొత్తానికున్న దదొక టే బంగళా. అక్కడి జనం దాన్ని "ఊరవతలి బంగళా" అంటారు. అదాఊరికీ దానిపక్కనున్న అడివికీ మధ్యలో ఉంది.

ఆ బంగళా సింహద్వారం తృప్తిగా ఆవులిస్తున్న పెద్దపులి నోరులా వుంటుంది. అక్కడ పీచేగలి పాము బుసలా కొద్ది భయాన్ని కలిగించేలా ఉంటుంది. డ్రాయింగ్ రూంలో అమర్చిన సోఫాలు, కల్లాకపటం తెలియకుండా ఆడుకునే చిన్న చిన్న పులిపిల్లల్లా వుంటాయి. అక్కడి మేడమెట్లు వాలుగా నిలుచున్న కొండ చిలువలాంటి కట్లపాములా ఉంటుంది. మొత్తానికి ఇల్లో పెద్ద తిమింగలంలా ఉంటుంది. ఆ బంగళాలోకెళ్ళడం కంటే అడవిలోకెళ్ళడమే తేలికని చాలామంది అనుకుంటుంటారు. నిజానికది బంగళాలా కాకుండా అడవిలోని ఓ గుహలానే ఉంటుంది.

పద్మతో వలపు నిద్రలేవని అభిప్రాయం లోనే మాధవరావుతో వివాహమైంది. పద్మలోని ఆడది పూర్తిగా మేల్కొనేసరికి ఇతనిలోని మగాడు బద్ధకించాడు.— రోజు తగ్గిపోయి.

మాధవరావు తరచు వేటకెళ్తుంటాడు, వేటకెళ్ళనప్పుడు షికారుకెళుతుంటాడు, అక్కడికీ వెళ్ళనప్పుడు ఇంట్లోనే తాగుతుంటాడు.

అతని చేతిలో—

వేటకెళ్ళినప్పుడు గన్నుంటుంది,

షికారు కెళ్ళినప్పుడు బెత్తముంటుంది.

ఇంట్లో ఉన్నప్పుడు విస్కీ గ్లాసుంటుంది.

అతను వేటకెళ్తే మృగాలు ఇక పరుగెత్తలేక అలసిపోతాయి.

షికారుకెళ్తే ఊర్లోని జనం భయంతో వంగి భక్తితో నమస్కరిస్తారు.

తాగుతున్నప్పుడు కళకళ్లాడే నిండుసీసాలు క్షణాలమీద ఖాళీఅయి వెలవెలబోతాయి.

• ◦ ◦

అది వసంతంలోని తొలి సంధ్య.

ఎందరోన్ని ముగ్ధులుగా చేసిన ప్రకృతి, షికారుకని వెళ్లిన మాధవరావుని మాత్రం ఏమీ చెయ్యలేకపోయింది.

అతను జీపుని అలా ఊరంతా తిప్పితిప్పి తిరిగి ఇంటికొస్తుండగా అతని చూపు చెదిరిపోయింది— ఓ దృశ్యం చూసి.

అతన్ని సైతం చలింపజేసిన ఆ దృశ్యం—

పులిని చంపుతున్న లేడిదికాదు,

సింహాన్ని తరుముతున్న కుందేలుదీకాదు,

పాముని పొడుచుకుతింటున్న పిచుకదీకాదు

ఇవేవీ కాకపోయినా—

అతని మనసు చెదిరింది, కన్ను చెదిరింది, మతిచెదిరింది-అలాగే చూస్తూ ఉండిపోయాడు.

అక్కడ దూరంగా పొదల్లో—

ఇద్దరు ప్రేమికులు....

ఒకరిలో మరొకరు....

మాధవరావుని అర్జంటుగా మనసులో పద్మ కదిలింది. వెంటనే జీపు స్టార్ట్ చేసాడు. చాలా కాలం తరువాత పద్మ తన భార్యన్న సంగతి గుర్తుకొచ్చినందుకు తనని తాను అభినందించుకున్నాడు.

అతను జీపు వేగాన్నింకా పెంచాడు.

పద్మని కళ్ళలో నింపుకుని పయనిస్తున్న మాధవరావు ఇప్పటికే అయిదారు యాక్సిడెంట్లని కొద్దిలో తప్పుకున్నాడు.

ఠక్కున జీపాపి—

"పద్మా!" అని పిలిచాడు. ఆమె వెనక్కి తిరిగి చూసింది.

"ఐయామ్ సారీ" అంటూ జీపు స్టార్ట్ చేసాడు.

కొత్త మోజులోఉన్న కుర్రకారు మాటలు విన్న బామ్మగారిలా నవ్వుకుని వెళ్లిపోయిందామె, అర్థంకాక.

'అచ్చు పద్మలాగే ఉందికదూ' అంతరాత్మని కన్విన్స్ చేయబోయాడతను.

ఇలాంటి ఆలోచనలు ఇంకా పూర్తవకుండానే ఇల్లొచ్చేసింది. ఆవేశంతో మలుపు తిప్పాడు. కొద్దిలో తప్పిందికానీ లేకపోతే అప్పుడే బయటికొస్తున్న మదన్ అతని జీపు కింద పడేవాడు. జీపునాపి ఒక్క క్షణం వెనక్కి తిరిగి చూసాడు— కానీ అవతలివ్యక్తి ఏమీ పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు. జీపుని దాని స్థానంలో ఉంచి ఇంట్లోకొచ్చాడు.

"ఇప్పటివరకూ మనింట్లోఉన్నవాడెవడు?" అని చినట్టడిగాడు.

"అతను మా ఊరి...." మాట పూర్తవకుండానే బెత్తం వాత పద్మజబ్బ మీద ఎర్రగా తేలింది,

పద్మ దెయ్యం పట్టినట్టు రెండుకళ్లు పెద్దవి

చేసి తల అడ్డంగా తిప్పుతూ అమాయకంగా చూసింది.

ఆ చూపుకర్థం, అనుమానపు పొరలున్న అతని కళ్లు చదవలేకపోయాయి.

"నాకు మనిషికి మృగానికి తేడా తెలీదు. జాగ్రత్త. ఈ అనుమానం మరోసారి కలిగితే వేట నాకు కొత్తకాదు," అంటూ పద్మని తన దగ్గరికి తీసుకుని బలంగా వాటేసుకుని కసిగా ముద్దుపెట్టుకున్నాడు. పద్మకి పెదవి తెగిపోయిందనే అనుమానం వచ్చింది.

పద్మకి దాదాపు పిచ్చెక్కినంత పనైంది. ఇన్నాళ్ళ తరువాత తన భర్త తనకేసి మొగ్గినందుకు ఆమె సంతోషించలేదు. పైగా లోలోన కుమిలిపోయింది.

ఊర్లోని జనమంతా మాధవరావు బంగళా ఆవరణలోనేఉన్నారు. అందరూ మాధవరావు రాకకోసం ఎదురు చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మొహంలోనూ భయం తాండవిస్తూంది.

మాధవరావు ఉన్నవాడు ఉన్నట్టే వచ్చేసాడు చేతిలో విస్కీ సీసాతో.

అందరూ వినయంగా నమస్కరించారు. అతను ప్రతి నమస్కారం చెయ్యలేదు. పైగా ఎందుకు అందరూ కలిసొచ్చారనైనా అడగలేదు కానీ అదే అర్థం వచ్చేలా చూసాడు.

"అడివిలోంచి ఓ మాయదారి పులి అయిదారు రోజులనుంచీ ఉర్లోకొస్తాఉంది బాబయ్యా! ఇప్పటికి అయిదుగుర్ని పొట్టపెట్టుకుంది తమరే రచ్చించాలి" అందరి తరపున ఓ పెద్ద తలకాయ విన్నవించుకున్నాడు.

"సరే! ఇవాళ రాత్రికొస్తా"

"అట్టాగే బాబయ్యా! రచ్చబండకాడ మాశేద్దామా?"

"ఊ" అంటూ లోనికెళ్లిపోయాడతను.

అతన్ని వేటాడమని ఎవరైనా పిలుస్తే చాలా సంబరపడిపోతాడు లేకపోతే అతనీ ఊరివాళ్ళ దగ్గిరికి వెళ్లేవాడే కాదు.

వేటకి కావలసిన విధంగా తయారవుతూ పద్మని తుపాకీ ఇమ్మన్నాడు దాన్ని అందుకుంటూ పద్మ బుగ్గమీది గాటుని చూసి మరీ సంబరపడి బయిటికి కదిలాడు.

జీపు సర్రున వచ్చి రచ్చబండ దగ్గరాగింది,

"నేనా జీపులోనే ఉంటాను. మీరు మీమీ ఇళ్ళకెళ్ళండి. ఇటునుంచి గాక అటునుంచైనా పులివస్తే, దాని అలికిడి అవగానే డప్పుకొట్టండి, మీకు గనుక తుపాకీపేలిన శబ్దం వినిపిస్తేపు చచ్చిందని అర్థం" అన్నాడు మాధవరావు పక్కనే వున్న విస్కీ సీసా మూత వూడిదీస్తూ.

రచ్చబండ దగ్గర ఆరు కాగడాలు వెలుగుతున్నాయి.

వాటి వెలుగులో నలుగురు మనుషులు.

కాగడాలు వెలుగుతున్నాయి—

రాత్రి కాలుతూంది—

అతను తాగుతూనే ఉన్నాడు.

మిగిలిన ముగ్గురూ పైకి బాగానే ఉన్నా లోలోపల జంకుతూనే ఉన్నారు—

పులి వస్తుందని కాదు వారిభయం—ఇతనా తాగిన మైకంలో వీళ్ళనే కాల్చేసి ఇంటికెళ్ళి హాయిగా పడుకుంటాడని!

అందరికీ అతనితో తాగొద్దని చెప్పాలనే ఉంది, కానీ ఎవరికీ చెప్పేధైర్యం లేదు, కనీసం వాళ్ళలో వాళ్ళైనా మాట్లాడుకో లేకపోతున్నారు.

రాత్రి పోతూనే ఉంది.

అతని తెల్లవారుతుండగా పట్టిన నిద్ర మధ్యాహ్నానికి గాని వదల్లేదు

"మీరింటికి...." అంటూ నసిగాడొకడు

"ఆ పులి అంతుచూసే వరకూ నేనింటి కెళ్ళేది లేదు. నువ్వు మా బంగళాకెళ్లి భోజనం పట్రా" అంటూ ఎవరికో పురమాయించాడు.

అలా రెండ్రోజులు గడిచాయి-

మూడో రోజదయాన్నే అతనికి చిరాకేసింది

'పదండి అడవిలోకెళ్లి ఉన్నపులు లన్నిటినీ చంపేద్దా'మని అతననలేదు. కారణం ఆరెండు రోజుల్లో ఆ పులి ఊర్లోకి మూడుసార్లొచ్చింది.

మేనీటర్ ఆ రాత్రి రాలేదు-

మూడోనాడు రాలేదు.

ఇక రాదని చాలామంది తీర్మానించుకున్నారు.

"ఈ ఒక్కరాత్రీ చూద్దాం" అన్నాడు



మాధవరావు. వాళ్లు కాదనలేకపోయారు.

ఆ రోజున కాపలా చాలా జాగ్రత్తగా జరిగింది. ఈ రోజుతో ఆ పులి ఆయువు చెల్లిందను కున్నారు అక్కడి వాళ్లు.

మాధవరావు క్షణక్షణానికీ రెచ్చిపోతున్నాడు.

సరిగ్గా ఉదయం ఆరయేసరికి, అతను పడిపోయాడు-

పులిని చూసి భయపడి కాదు- తాగుడెక్కువై.

అతికష్టం మీద మరో గంటకి తెలివి తెచ్చుకుని ఇక నిలబడలేక ఇంటికిపోతూ "ఏదైనా అయితే డప్పులు వాయించం" డంటూ, జీపెక్కాడు. అతనిలాగే అదీ మత్తుగా కదిలింది.

అలవాటు ప్రకారం వెళ్తున్నాడే తప్ప తనెటు వెళ్తున్నదీ అతనికి తెలీడం లేదు.

అంతటి మగతలోనూ జీపునాపేసి వెనక్కి తిరిగి చూసాడు. కళ్లు బాగా పెద్దవిచేసి-అతనికి కనిపించింది పులి కాదు, ఓ వ్యక్తి.

మాధవరావుకి నిషా అంతా దిగినంత పనైంది.

మరుక్షణం జీపు తన బంగళా ముందాగింది.

ఎదురొచ్చిన పద్మని గన్‌తో అవతలికి నెట్టేసి పద్మని గుచ్చుచూసాడు.

భయంతో ఒణికిపోయింది పద్మ.

"వాడు మళ్ళీ మనింటికెందుకొచ్చాడు? చెప్పు?"

"ఎవరండీ" అంది పద్మ అమాయకంగా.

"వాడే ఇదివరకొచ్చాడే మీ ఊరి వాడు."

"ఇక్కడికెవరూ రాలేదండీ."

"రాలేదూ! సరే! మీ ఇద్దర్నీ ఒకేసారి కాల్చేస్తా" నంటూ తుపాకి నవతలికి విసిరాడు.

"పులి దొరక లేదని...."

పద్మ మాట పూర్తవకుండానే విప్పుతున్న బెల్టు ఆమె మీద ఫెళ్ళుమంది ఏదో మాట్లాడబోతున్న పద్మని ఆపేసి ఒళ్లంతా రక్తం చిమ్మేలా కొట్టి అలిసిపోయిన మాధవరావు విస్కీకేసి వెళ్ళాడు.

పద్మ కళ్ళలో నీరు తిరగలేదు—నిప్పులు చిమ్మాయి.

పిల్లల్ని పట్టుకోడానికెల్తూంటే బుసల్తో చూసే తల్లి పులిలా ఉందామె.

పద్మ పడగ్గదిలోకెళ్ళి ఆలోచింప నారంభించింది. తనాలోచనల్లోని ప్రతి వాక్యంలోనూ తనుఅనాథ అనేది అద్యంతాల్లో ఎక్కడోక్కడుంటూనే ఉంది.

సాయంత్రమైనా బయిట వర్షం కురుస్తూనే ఉంది,

మాధవరావు తాగుతూనే ఉన్నాడు

పద్మ ఆలోచిస్తూనే ఉంది.

దాదాపు ఎనిమిదైంది.

రయ్యిమనివీచేగాలి ఆ బంగళానెక్కడికైనా ఎత్తుకుపోతుందేమని పించేలా ఉధృతంగా ఉంది.

ఆ గాలికి దీపాలూగుతున్నాయి.

ఆకాశాన్ని చింపుతున్నట్టు మెరుపులు మెరు



ష్తున్నాయి.

కొన్ని వేల వృక్షాలు ఒక్కసారిగా కూలుతున్నట్టు ఫెళఫెళమని ఉరుములు ఉరుముతున్నాయి.

మాధవరావుకి లేచే ఓపికలేక కుర్చీలోనే కూరుకుపోయాడు.

ఇంతలో ఊర్లోంచి సన్నగా అరుపులు వినిపించాయి పద్మకి.

"పులి"

"పులి"

ఇంతలో పద్మకి పులి కంటబడింది. ఊళ్లోని జనమంతా ఆ పులిని కాగడాలతోనూ డప్పులతోనూ తరుముతున్నారు. అడివిలోకి కాదు - మాధవరావు బంగళాలోకి, ఆ పులి బంగళాలోకి తప్ప ఇంకెక్కడికీ వెళ్ళలేకుండా చుట్టుముట్టి తరమసాగారు.

కిటికీ తలుపు మూసి గన్నుని అందుకుని మాధవరావుని లేపింది పద్మ-లాభంలేదు అతను లేచేస్థితిలో లేడు.

పద్మ వెళ్ళి తలుపు తోసింది-కానీ బయటి ళ్ళలేదు

లోపలి కొచ్చింది.

అయిదో మెట్టు మీదగురి చూస్తూకూర్చుంది.

వాన జల్లుకి డ్రాయింగ్ రూమంతా తడు ంది, అక్కడే కూర్చున్న మాధవరావు ద కూడా ఒకటి రెండు జల్లులు పడినా నిలో కదలిక లేదు

డ్రాయింగ్ రూం లోని దీపాలూ గు న్నాయి.

డప్పుల చప్పుడు ఎక్కువైంది.

పద్మ గుండె దడదడలాడింది.

తన గురి తప్పకూడదని మనసులో మెదిలివ దేవుణ్ణి మొక్కింది పద్మ,

తళుక్కున మెరిసిన మెరుపుతోబాటే సుడి గాలిలా లోపలకొచ్చింది పులి—

పద్మ చేతిలో తుపాకీ ఉంది

తుపాకీలో గుళ్లున్నాయి

ఎదురుగా పులి ఉంది—అయినా ఆమె తుపాకీని పేల్చలేదు. ఐదునుండి ఆరో మెట్టుకి మారింది.

ఎదురుగా మనిషున్న విషయాన్ని పులి గ్రహించింది.

పులి వచ్చిందనే విషయాన్ని మాధవరావు గ్రహించాడంత మైకంలోను.

లేచి లైటర్ వెలిగించబోయాడు మాధవరావు

అంతకంటే ముందే పులి ఎగిరి అతని మెడ మీద పంజాకొట్టింది.

అయినా పద్మ చేతిలోని తుపాకీ పేలలేదు

ఫెడి ఫెడిమని వరసన మాధవరావు మీద పంజాల దెబ్బలు

అంతే—

పులి చేతిలో మాధవరావు

పద్మ చేతితో పులి హతులయ్యారు.

o o o

"పద్మ పద్మా ఇంకా అలాగే కూర్చున్నావే" అన్నాడు మదన్. ✻